ఆంధ్రజ్యోతి
సిద్దిపేట
మంగళవారం 15 అక్టోబరు 2024 5


చేర్యాలలో అమ్మవారి శోభాయాత్రలో బోనం ఎత్తుకుని కోలాటం ఆడుతున్న మహిళలు

ఘనంగా దుర్గాదేవి నిమజ్జనం

దుర్గాదేవి శరన్నవరాత్రోత్సవాలు ముగిసిన నేపథ్యంలో చేర్యాల, కొమురవెల్లి మండలాల్లో సోమవారం అమ్మవారి నిమజ్జనాన్ని వైభవంగా నిర్వహించారు. అమ్మవారిని వీధుల గుండా భక్తుల కోలాటాల నడుమ ఊరేగింపు చేపట్టారు. అమ్మవారి నామస్మరణ మార్మోగింది. అనంతరం చెరువుల్లో నిమజ్జనం చేశారు. దేవీస్నేహ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన శోభాయాత్రలో భక్తులు, చిన్నారులు అధికసంఖ్యలో పాల్గొని సందడి చేశారు.

- చేర్యాల, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి)



జాతకం మారిపోయింది

- బతుకు భారమై..ఉపాధి కరువై
- చిలక జ్యోతిష్యుల దుర్భర పరిస్థితి

7





ట్రాన్స్'ఫార్మర్' కష్టాలు తీర్చుదాం

- 'ఆంధ్రజ్యోతి' కథనానికి సీఎండీ ముషారఫ్ స్పందన
- త్వరలో జిల్లా అధికారులతో సమీక్ష
- సమస్యను సీఎండీ దృష్టికి తీసుకెళ్లిన మాజీ మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యే 'కొత్త'

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

దుబ్బాక, అక్టోబరు 14: (ఆంధ్రజ్యోతి) : సిద్దిపేట జిల్లాకు అవసరమైన విద్యుత్ సామగ్రిని అందిస్తామని, సామగ్రి వివరాలను (ఇండెంట్) తక్షణమే పంపాలని జిల్లా ఎస్‌ఈ చంద్రమోహన్‌ను సోమవారం టీజీఎస్‌పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ ఆదేశించారు. 'ఆంధ్రజ్యోతి' దినపత్రికలో 'ట్రాన్స్'ఫార్మర్ కష్టాలు అనే శీర్షికన సోమవారం ప్రచురితమైన కథనానికి టీజీఎస్‌పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ స్పందించారు. పత్రికలో వచ్చిన కథనంతో పాటు జిల్లాలోని విద్యుత్ సమస్యలను మాజీ మంత్రి హరీశ్‌రావు, దుబ్బాక ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి ఆయన దృష్టికి తీసుకెళ్లారు. జిల్లాలో ఏడు నెలలుగా ఒక్క స్తంభం కూడా సమకూర్చిన దాఖలాలు లేవని చెప్పారు. అలాగే పలు సమస్యలను ఆయన ముందుంచారు. అవసరమైన సామగ్రిని అందిస్తామని, త్వరలోనే జిల్లా అధికారులతో విద్యుత్‌పై సమీక్షా సమావేశం నిర్వహిస్తామని టీజీఎస్‌పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ చెప్పారు. ఎస్‌ఈ చంద్రమోహన్‌తో కూడా మాజీ మంత్రి హరీశ్‌రావు, దుబ్బాక ఎమ్మెల్యే కొత్తప్రభాకర్‌రెడ్డి మాట్లాడారు. ఎస్‌ఈ చంద్రమోహన్ 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడారు. జిల్లాలో అవసరమైన సామగ్రిని త్వరితగతిన సమకూర్చనున్నట్లు తెలిపారు. జిల్లాలో 40 ట్రాన్స్‌ఫార్మర్లు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. సుమారు 120కిలోమీటర్ల కండక్టర్లు అందుబాటులో ఉన్నట్లు ఆయన తెలిపారు. అగ్రిమెంట్‌లు కూడా ఎక్కడా జాప్యం చేయడం లేదని, వెంటనే పూర్తిచేస్తున్నట్లు పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరి మృతి

6



ఎకరా రిజిస్ట్రేషన్‌కు రూ.7లక్షలు

'ధరణి' తెచ్చిన తంటా.. కొన్ని భూములకు విపరీతంగా మార్కెట్ రేట్లు

- మార్కెట్‌లో ఎకరా రూ.30లక్షలు
- ధరణిలో రూ.87.30లక్షలు
- అమ్మాలన్నా..కొనాలన్నా రూ.లక్షల్లో ఫీజులు
- నిలిచిన లావాదేవీలు
- మార్కెట్ విలువ తగ్గించాలని వేడుకోలు

చేర్యాల, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి) : 'ధరణి' రైతులకు దడ పుట్టిస్తోంది. వ్యవసాయ భూముల లావాదేవీల నిర్వహణకు ప్రభుత్వం ప్రత్యేకంగా తీసుకొచ్చిన ధరణి ద్వారా కొన్ని భూములకు ప్రయోజనం కలుగుతున్నా.. మరికొన్నింటితో రైతులు కష్టాలు ఎదుర్కొంటున్నారు. సాంకేతిక లోపం కారణమో, సంబంధిత అధికారుల నిర్లక్ష్యమో కానీ పలు సర్వే నంబర్ల మార్కెట్ విలువ అడ్డగోలుగా నమోదు కావడంతో భూమిని విక్రయించాలన్నా, కొనుగోలు చేయాలన్నా, గిఫ్ట్ ఇవ్వాల్సినా, ల్యాండ్ కన్వర్షన్ చేయాలన్నా రూ.లక్షల్లో రుసుం చెల్లించాల్సి వస్తుండడంతో బెంబేలెత్తిపోతున్నారు. సదరు సర్వే నంబర్లలో భూమిని విక్రయించగా వచ్చే డబ్బు కొద్దిమొత్తంలో ఉంటుంది. కానీ ధరణిలో మార్కెట్ విలువ అంతకు రెండింతలు చూపుతుండటంతో కొనుగోళ్లకు వెనుకడుగు వేస్తుండటంతో లావాదేవీలు నిలిచిపోతున్నాయి.

చేర్యాల పట్టణ రెవెన్యూ పరిధిలో సుమారు 11,200 ఎకరాల వ్యవసాయ భూ విస్తీర్ణం ఉన్నది. ధరణికి ముందు సుమారు 11 వేల మంది రైతులకు 9,955 ఖాతానంబర్లు ఉండగా, రెండేళ్లలో సుమారు 3వేల ఖాతాలు పెరిగాయి. దేవాదుల ద్వారా గోదావరి జలాలతో భూగర్భ జలాల నీటిమట్టం పెరగడంతో ఇక్కడి భూములకు డిమాండ్ ఏర్పడింది. ప్రస్తుతం పట్టణంలో జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న భూమి ఎకరాకు రూ.80-90 లక్షలు, అంతర్గత ప్రధానదారుల్లో రూ.50-60 లక్షలు, చివరన ఉన్న భూములను రూ.30-40 లక్షల చొప్పున విక్రయిస్తున్నారు.

400 నంబర్లలో

పట్టణంలో 90 శాతం మేర భూములకు ధరణి మార్కెట్ విలువ ఎకరాకు రూ.3.75 లక్షలు ఉండగా, కొన్నినంబర్లకు రూ.84.70 లక్షలు, రూ.87.40 లక్షలు చూపుతుంది. ఆయా రెండు అధిక విలువ చూపుతున్న భూములను ప్రస్తుత మార్కెట్ విలువ ప్రకారం విక్రయిస్తే అందులో సగానికి తక్కువ కూడా రావడం లేదు. రూ.3.75లక్షల విలువ ఉన్న భూములను విక్రయిస్తే ఎకరాకు రిజిస్ట్రేషన్ ఖర్చులు రూ.20-25 వేలు అవుతుండగా, రూ.84.70, రూ.87.40లక్షల విలువ చూపుతున్న భూములకు ఎకరాకు రూ.6-7 లక్షలు, కన్వర్షన్‌కు రూ.1లక్షకు పైగా అవుతుండటంతో బెంబేలెత్తుతున్నారు. రూ.వేలల్లో అయ్యే ఖర్చులు రూ.లక్షల్లో భరించాల్సి వస్తుండడంతో సుమారు 400నంబర్ల భూముల్లో లావాదేవీలు పూర్తిగా నిలిచిపోయాయి. మార్కెట్ విలువ అధిక మొత్తం నమోదు కావడంపై రెవెన్యూ, రిజిస్ట్రేషన్ శాఖాధికారుల వద్ద స్పష్టమైన సమాచారం లేకపోవడంతో రైతులు దిగులు చెందుతున్నారు. రిజిస్ట్రేషన్‌శాఖ ఉన్నతాధికారులు స్పందించి మార్కెట్ విలువను తగ్గించి న్యాయం చేయాలని రైతులు కోరుతున్నారు.

గతంలో ప్రతిపాదనలు పంపించినా...

చేర్యాల పట్టణం రెవెన్యూ పరంగా గుర్జకుంట, ముస్త్యాల, నర్సాయపల్లి, చుంచనకోట గ్రామాల వరకు విస్తరించి ఉంది. వీటిలో పలు సర్వే నంబర్లలో అడ్డగోలు ధరలు ఉండడంతో రైతులు, కొనుగోలుదారుల ఇబ్బందుల దృష్ట్యా మార్కెట్ విలువను తగ్గించాలని మున్సిపల్ వైస్‌చైర్మన్ నిమ్మ రాజీవ్‌రెడ్డి సంబంధిత సర్వేనంబర్ల జాబితాను మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డికి విన్నవించడంతో పాటు ఇతర నాయకులు హరీశ్‌రావు దృష్టికి తీసుకెళ్లారు.సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం నుంచి ప్రధాన కార్యాలయానికి ప్రతిపాదనలు పంపించారు. నెలలు గడిచినా ఎలాంటి ప్రయోజనం కానరాకపోవడంతో ఉసూరుమంటున్నారు.



ధరణి సైట్‌లో మార్కెట్ విలువ 84.70 లక్షలు ఉన్న దృశ్యం

ప్రభుత్వ నిర్ణయంపై ఆశలు

ధరణి పోర్టల్‌ను రద్దుచేసి భూమాతను అందుబాటులోకి తీసుకురావడంతో పాటు హెచ్చుతగ్గులున్న భూముల మార్కెట్ విలువలను సవరిస్తామని ప్రభుత్వం కొద్దిరోజులుగా ప్రకటించి కసరత్తు చేపట్టింది. వచ్చే నవంబరు నుంచి అమలుకు చర్యలు తీసుకుంటున్న క్రమంలో ఇక్కడి అధిక విలువను సవరిస్తారని ఆశలు పెట్టుకున్నారు. తమ కుటుంబ, ఆర్థికపర ఇబ్బందుల దృష్ట్యా మార్కెట్ విలువ తగ్గించాలని వేడుకుంటున్నారు.

21 గుంటల భూమికి రూ.3 లక్షలకు పైగా ఖర్చు



చేర్యాల పట్టణ శివారులోని సర్వే నంబరులో 860/సిలో 21 గుంటల భూమిని కొన్నినెలల క్రితం కొనుగోలు చేశాం. కానీ మార్కెట్ విలువ రూ.84.70 లక్షలు ఉండటంతో రిజిస్ట్రేషన్ ఖర్చులు రూ.3 లక్షలకు పైగా చెల్లించాల్సి వచ్చింది. కానీ ప్రస్తుతం భూమి విక్రయించినా రూ.30లక్షలు లేని పరిస్థితి ఉంది. తప్పనిసరి పరిస్థితుల్లో తిప్పలు పడాల్సి వచ్చింది.

- అయిత సంపత్, చేర్యాల కొనుగోలుదారు

భూమిని కొంటలేరు



చేర్యాల శివారులోని సర్వేనంబర్లు 22, 23, 26, 27 లో మాకు వ్యవసాయ భూమి ఉంది. కుటుంబ అవసరాల నిమిత్తం విక్రయించేందుకు మార్కెట్‌లో పెట్టాం. ఎంతోమంది కొనుగోలు చేయడానికి వచ్చినా మార్కెట్ విలువ రూ.84.70 లక్షలు ఉండటంతో రూ.7లక్షలు చార్జీలు అవుతున్నాయని ఉపసంహరించుకుంటున్నారు. భూమి ఉండీ అవసరానికి అమ్ముకోలేని పరిస్థితి దాపురించింది.

- ఎర్రోల్ల పరశురాములు, రైతు చేర్యాల



పల్లె నుంచి పట్నం బాట..

రాజీవ్ రహదారిపై వాహనాల రద్దీ రెండోరోజు కూడా కొనసాగింది. పండుగకు సొంత ఊర్లకు వెళ్లిన వారు హైదరాబాద్‌కు తిరుగుపయనమవ్వడంతో కొండపాక మండలం దుద్దెడ టోల్‌ప్లాజా వద్ద వాహనాలు బారులు తీరాయి. సోమవారం సాయంత్రం వాహనాల రద్దీ బాగా పెరిగింది. సుమారు కిలోమీటర్ మేర వాహనాలు నిలిచిపోయాయి. టోల్‌ప్లాజా సిబ్బంది ఎప్పటికప్పుడు వాహనాలను పంపిస్తున్నప్పటికీ రద్దీ పెరుగుతూ వచ్చింది. సాధారణ కౌంటర్ల కంటే మరో రెండు కౌంటర్లను పెంచి వాహనాలు పంపిస్తున్నారు.

- కొండపాక, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి)

డీఎస్సీ అభ్యర్థులకు నేడు కౌన్సెలింగ్

- అలాట్మెంట్ ఆర్డర్స్ ఇవ్వనున్న అధికారులు



సిద్దిపేట కల్చరల్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): డీఎస్సీ-2024లో ఎంపికైన అభ్యర్థులకు మంగళవారం కౌన్సెలింగ్ చేపట్టనున్నట్లు జిల్లా విద్యాధికారి శ్రీనివాస్‌రెడ్డి ప్రకటనలో తెలిపారు. నియామకపత్రాలను అందుకున్న జిల్లాలోని ఎస్‌జీటీ, స్కూల్ అసిస్టెంట్ అన్ని విభాగాలు కలుపుకొని 260 మంది అభ్యర్థులకు సిద్దిపేట కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు చెప్పారు. కౌన్సెలింగ్‌కు హాజరయ్యే అభ్యర్థులు తమ వెంట నియామక పత్రాలను తీసుకుని రావాలని సూచించారు. కౌన్సెలింగ్ తర్వాత అభ్యర్థులకు పోస్టింగ్‌కు సంబంధించిన అలాట్మెంట్ ఆర్డర్స్ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఉదయం 10 గంటలకు అన్ని సబ్జెక్టుల స్కూలు అసిస్టెంట్‌లు (తెలుగు, ఉర్దూ మీడియం), ఎస్‌జీటీ (ఉర్దూ మీడియం), తెలుగు, హిందీ భాషా పండిత్ అభ్యర్థులకు కౌన్సెలింగ్ ఉంటుందని, మధ్యాహ్నం 2 గంటలకు ఎస్‌జీటీ (తెలుగు మీడియం) అభ్యర్థులకు కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.


ప్రజావాణిలో అర్జీలను స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి

ప్రజావాణికి 29 దరఖాస్తులు

సిద్దిపేట కలెక్టరేట్, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి జిల్లా నలుమూలల నుంచి వివిధ సమస్యల పరిష్కారానికి బాధితులు తరలివచ్చారు మొత్తం 29 దరఖాస్తులు వచ్చినట్లు జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రజావాణిపై ఎంతో నమ్మకంతో వస్తుంటారని, అర్జీలు ఇచ్చిన ప్రతీ ఒక్కరికీ న్యాయం చేకూరాలని జిల్లా అధికారులకు ఆయన సూచించారు. కార్యక్రమంలో డీఆర్వో నాగరాజమ్మ, డీఆర్డీవో జయదేవ్ ఆర్యా, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

పరిహారం ఇప్పించండి..

- బుజ్జమ్మ



మాది తొగుట మండలంలోని పల్లెపహాడ్ గ్రామం. మా ఊరు మల్లన్నసాగర్ ముంపులో పోయింది. మా ఇల్లు, భూములు అన్ని సర్వం కోల్పోయాం. మా ఇంటి నంబర్ పీ.486/1 పరిహారం రాలేదు. మాకు పరిహారం ఇచ్చి ఆదుకోవాలి.

పెన్షన్ అందించండి సారు

- అనురుద్దీన్, దివ్యాంగుడు కొండాపూర్



గతేడాది సెప్టెంబరులో వైద్య పరీక్షలు నిర్వహించి వంద శాతంతో సదరం సర్టిఫికెట్ అందించారు. నాటి నుంచి అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేసినా దివ్యాంగుల పెన్షన్ నాకు మంజూరు కావడం లేదు. పెన్షన్ అందించి ఆదుకోవాలి.

ఆపరేటర్‌పై చర్యలు తీసుకోవాలి

- స్వామి, గాజులపల్లి

నా కూతురు దివ్యాంగురాలు. మూడు నెలల పెన్షన్ పెండింగ్‌లో ఉంది. జూలైలో సదరం క్యాంపులో 85 శాతంతో సర్టిఫికెట్ మంజూరు చేశారు. కానీ పెన్షన్ రావడం లేదు. జిల్లాలోని పెన్షన్ సెక్షన్‌లో పనిచేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్‌ను అడిగితే దురుసుగా ప్రవర్తిస్తున్నాడు. అతనిపై చర్యలు తీసుకుని, నా బిడ్డకు పెన్షన్ అందించాలి.

అటవీ శాఖలో పుష్పరాజ్‌లు

- మహారాష్ట్ర కట్టెకోత మిల్లులో తెలంగాణ పర్మిట్లు!
- ఆ రాష్ట్ర విజిలెన్స్ తనిఖీల్లో బయటపడ్డ వైనం
- మెదక్, సంగారెడ్డి జిల్లాల పర్మిట్లు పక్కదారి
- కలప స్మగ్లర్లతో కొందరు సిబ్బంది కుమ్మక్కు
- ధూలే ప్రాంతం నుంచి విలువైన కలప స్మగ్లింగ్

మెదక్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): మెదక్ జిల్లా అటవీ శాఖలో అవినీతి రాజ్యమేలుతోంది. మహారాష్ట్ర నుంచి అక్రమంగా అరుదైన జాతి కలప దుంగలను తరలించేందుకు ఇక్కడి సిబ్బంది కొందరు అండగా నిలుస్తున్నారు. సిబ్బంది, స్మగ్లర్లు కుమ్మక్కవ్వడంతో మెదక్, సంగారెడ్డి జిల్లాల్లో రైతులు, కలప మిల్లులకు జారీ చేసే పర్మిట్లు పక్కదారి పడుతున్నాయి. మహారాష్ట్ర అటవీశాఖ విజిలెన్స్ అధికారులు అక్కడి కలప మిల్లుల్లో జరిపిన తనిఖీల్లో ఈ వ్యవహారం వెలుగుచూసింది. మహారాష్ట్ర, గుజరాత్, మధ్యప్రదేశ్ సరిహద్దులోని ధూలే అనే ప్రాంతంలోని ఓ కలప మిల్లులో ఆకేషియా, కటేచూ, సండ్ర జాతుల కలప దుంగల డంపును గుర్తించారు. అక్కడే మెదక్, సంగారెడ్డి జిల్లాల అటవీ శాఖ అధికారుల సంతకాలతో ఉన్న పర్మిట్లు బయటపడ్డాయి. వారు ఇచ్చిన సమాచారంతో ఇక్కడి అధికారులు విచారణ ప్రారంభించారు.

మెదక్ రేంజ్ కార్యాలయం నుంచి..

మెదక్ జిల్లాకు చెందిన ఓ వ్యక్తి తన సొంత భూమిలోని చింత చెట్లను తొలగించడానికి అనుమతి ఇవ్వాలని డీఎఫ్‌వోకు దరఖాస్తు చేసుకున్నాడు. దీంతో అధికారులు అతనికి నాలుగు పర్మిట్లు జారీ చేశారు. ఒక పర్మిట్‌తోనే పని పూర్తి కావడంతో అతను మిగిలిన మూడింటిని (నంబర్లు 085423, 085424, 085425) స్థానిక రేంజ్ అధికారి మనోజ్‌కుమార్‌కు తిరిగి ఇచ్చేశాడు. వాటిని నిబంధనల ప్రకారం రిజిస్టర్‌లో నమోదు

మిగతా 8వ పేజీలో...

అలంకారప్రాయంగా డంపింగ్‌యార్డులు

- సేకరించిన చెత్తను గ్రామశివారుల్లో తగలబెడుతున్న వైనం

8

SUPER HIT నేడే చూడండి



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ 11.00,2.00,6.00,9.00

మల్లికార్జున 70 - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

మెగా 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

SUPER HIT నేడే చూడండి



సంధ్య 35ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్

Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

11.15,2.15,6.15,9.15

GLOBAL CINEMAS RELEASE


SUPER HIT నేడే చూడండి



దేవి 70 - ఆర్.టి.సి. క్రాస్‌రోడ్స్ 11.00,2.00,6.00,9.00

ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

విజయవంతమైన 3వ వారం



సుదర్శన్ 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్

Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

11.00,2.30,6.15,9.45

హిందీ వర్షన్

ఈనెల 18న బ్రహ్మాండమైన విడుదల



ఈ నెల 18న బ్రహ్మాండమైన విడుదల



CITADEL CREATIONS THRU PARAMJYOTHI FILMS

ఈ నెల 18న బ్రహ్మాండమైన విడుదల



సుదర్శన్ 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 8.00 am

Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

మల్లికార్జున 70 ఎంఎం - కూకట్‌పల్లి 8.00 am

ఈనెల 18న బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్లెక్స్ 70 - మూసాపేట్

విజయలక్ష్మి 70ఎంఎం - ఎల్.బి.నగర్

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

సిద్దిపేట క్రైం, అక్టోబర్ 14 (ఆంధ్రజ్యోతి) : అతి వేగంతో బైక్‌ను నడిపి రోడ్డు దాటుతున్న వ్యక్తిని ఢీకొనడంతో ద్విచక్ర వాహనదారుడితో పాటు రోడ్డు దాటుతున్న లారీ క్లీనర్ సహా ఇద్దరూ మృతిచెందిన సంఘటన సిద్దిపేట పట్టణ శివారులో సోమవారం చోటుచేసుకున్నది. సిద్దిపేట టూటౌన్ సీఐ ఉపేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. సిద్దిపేట అర్బన్ మండలం మందపల్లి గ్రామానికి చెందిన ముడికె మల్లేశం(32) హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నాడు. దసరా సందర్భంగా స్వగ్రామానికి వచ్చిన అతడు మిట్టపల్లిలోని స్నేహితుల వద్దకు వెళ్లాడు. సోమవారం తెల్లవారుజామున సుమారు రెండు గంటల సమయంలో ద్విచక్రవాహనంపై స్వగ్రామానికి ప్రయాణమయ్యాడు. సిద్దిపేట పట్టణ శివారు కరీంనగర్ బైపాస్ రోడ్డులో తమిళనాడు హోటల్ వద్ద రోడ్డు పక్కన లారీని ఆపి హోటల్‌లో టీ తాగి తిరిగి లారీ వద్దకు వెళ్లేందుకు రోడ్డు దాటుతున్న బీదర్‌కు చెందిన లారీ క్లీనర్ రసూల్‌ఖాన్‌ను ద్విచక్ర వాహనంపై వేగంగా వెళుతున్న మల్లేశం ఢీకొట్టాడు. రసూల్‌ఖాన్ తలకు తీవ్ర గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రమాదంలో తీవ్ర గాయలైన మల్లేశంను స్థానికుల ద్వారా సమాచారం తెలుసుకున్న అతడి కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. ఘటనలో మరో వ్యక్తి గణేష్ సైతం గాయపడ్డాడు. ఘటనపై మృతుడు రసూల్‌ఖాన్ అన్న అంజద్‌ఖాన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

గంజాయి మొక్కలు పెంచుతున్న యువకుడి అరెస్టు

వెల్దుర్తి, అక్టోబరు14 (ఆంధ్రజ్యోతి) : పొలంలో గంజాయి మొక్కలు పెంచుతన్న యువకుడిపై రామాయంపేట ఎక్సైజ్ పోలీసులు సోమవారం కేసు నమోదు చేశారు. రామాయంపేట ఎక్సైజ్ సీఐ రాణి తెలిపిన వివరాల ప్రకారం... మండల పరిధిలోని శెట్టిపల్లి గ్రామానికి చెందిన ఎల్లబోయిన భూపాల్(25) తండా సమీపంలో ఉన్న తన పొలం వద్ద గంజాయి మొక్కలు పెంచుతున్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు ఎక్సైజ్ ఎస్ఐ విజయ్‌సిద్ధార్థ్, సిబ్బందితో కలిసి దాడి చేశాడు. 12 గంజాయి మొక్కలను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిపై కేసు నమోదు చేసిన ఎక్సైజ్ పోలీసులు యువకుడిని వెల్దుర్తి తహసీల్దార్ కృష్ణ ఎదుట బైండోవర్ చేశారు.

పిడుగుపాటుకు ఎద్దు మృతి

వట్‌పల్లి, అక్టోబరు14 (ఆంధ్రజ్యోతి) : పిడుగు పడి ఎద్దు మృతి చెందిన ఘటన వట్‌పల్లి మండల పరిధిలో సోమవారం చోటుచేసుకున్నది. మరువెల్లి గ్రామానికి చెందిన చింతలగట్టు సంగన్న తన పశువులు పశుగ్రాసం కోసం పంట చేనుల వద్దకు తీసుకెళ్లాడు. ఈ క్రమంలో ఉరుములు, మెరుపులతో కురిసిన భారీ వర్షం కురియగా, ఎద్దుపై పిడుగు పడటంతో అక్కడిక్కడే మృతి చెందింది. దీని విలువ రూ.80 వేలు ఉంటుందని బాధితుడు తెలిపారు.

ఈనెల 18న బ్రహ్మాండమైన విడుదల



SACHIN CINEMAS LLP THRU NTR CINEMAS 9030161717

ఈనెల 18న బ్రహ్మాండమైన విడుదల



NTR CINEMAS 9030161717



BGM STUDIO RELEASE

క్రైం కార్నర్

చెరువులో పడి వ్యక్తి మృతి


రాములు (ఫైల్)

వర్గల్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి) :ప్రమాద వశాత్తు చెరువులో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన సోమవారం వర్గల్ మండలం తునికి మక్తా గ్రామంలో వెలుగు చూసింది. గౌరారం ఎస్ఐ కరుణాకర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన సుందు రాములు (58) ఆదివారం ఒకరి దశదిన కార్యక్రమం హాజరై సాయంత్రం గ్రామ శివారులోని అంసోనీ చెరువు కుంటకి స్నానం చేయడానికి వెళ్లి తిరిగి రాలేదు. సోమవారం ఆ చెరువులో గాలింపు చర్యలు చేపట్టగా రాములు మృతదేహం లభించింది. మృతుడి కొడుకు మహేశ్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

చేపల వేటకు వెళ్లి..

దుబ్బాక, అక్టోబరు14(ఆంధ్రజ్యోతి): చేపల వేటకు వెళ్లిన వ్యక్తి చెరువులో శవమై తేలాడు. వివరాల్లోకి వెళ్తే దుబ్బాకకు చెందిన పెంటం నర్సింహులు, సుమలత దంపతుల పెద్దకుమారుడు రమేష్(35) చేపలు పడుతూ జీవనం సాగిస్తున్నాడు. శనివారం ఏదుల్లా చెరువులోకి చేపల వేటకని వెళ్లిన రమేష్ ఎంతకీ ఇంటికి తిరిగిరాలేదు. దీంతో అతడి భార్య రూప దుబ్బాక పోలీసులను ఆశ్రయించారు. సోమవారం చెరువు వద్దకి వెళ్లి చూడగా నీటిపై శవం తేలి కనిపించింది. మృతుడి కాలుకు వల చుట్టుకుని ఉండడంతో ప్రమాదశవాత్తు నీట మునిగి మృతిచెంది ఉంటాడని భావిస్తున్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మురికి కాలువలో పడి..

దుబ్బాక, అక్టోబరు14(ఆంధ్రజ్యోతి): మురికికాలువలో పడి వ్యక్తి మృతిచెందాడు. వివరాల్లోకి వెళ్తే దుబ్బాక మున్సిపాలిటీ లచ్చపేట వార్డుకు చెందిన పూజశంకర్ ఆదివారం తన సమీప బంధువు ఇంటికని సైకిల్‌పై బయలుదేరాడు. మార్గమధ్యలో దుబ్బాక టీటీడీ కల్యాణ మండపం సమీపంలోని మురికి కాలువ వద్ద అతడు మూత్ర విసర్జన చేస్తుండగా, అదుపుతప్పి కాలువలో పడిఊపిరాడక మృతిచెందాడు. సోమవారం ఉదయం కొంతమంది అటుగా వెళ్తుండగా శంకర్ మృతదేహాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. అక్కడికి చేరుకుని వారు మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించారు. మృతుడి భార్య రాధ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ గంగరాజు తెలిపారు.

పాముకాటుతో మహిళ..

శివ్వంపేట, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి) : పాము కాటుతో మహిళ మృతి చెందిన సంఘటన దంతాన్‌పల్లి గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. గ్రామస్థులు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన గేడి జ్యోతి (28) పశువులకు మేత వేసేందుకు ఇంటిదగ్గర గడ్డి తీస్తున్న క్రమంలో పాముకాటుకు గురైంది. వెంటనే కుటుంబీకులు ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందినట్లు గ్రామస్థులు తెలిపారు. మృతురాలికి నలుగురు కూతుర్లు ఉన్నారు. 60 రోజుల ఆడ శిశువు తల్లిపాల కోసం ఏడ్వడం చూపరులను కలచివేసింది.

ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య


మల్లికార్జున్

శివ్వంపేట, అక్టోబరు 14 :(ఆంధ్రజ్యోతి) ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ తగాదాలతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన పిల్లుట్ల గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. పోలీసులు, గ్రామస్థులు తెలిపిన వివరాల మేరకు మండల పరిధిలోని పిల్లుట్ల గ్రామానికి చెందిన లేంకెల మల్లికార్జున్ (42) ఈ నెల 12న మద్యం మత్తులో భోజనం విషయంలో భార్యతో గొడవపడి ఇంట్లో నుంచి వెళ్లిపోయాడు. కుటుంబీకులు గతం లాగే బంధువుల దగ్గరికి వెళ్లవచ్చునని భావించారు. కాగా సోమవారం స్థానిక పెద్ద చెరువులో శవమై తేలాడు. మృతుడి భార్య మాధవి ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు ఎస్సై మహిపాల్ రెడ్డి తెలిపారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

హత్నూర, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి చెందిన సంఘటన హత్నూర పోలీస్ స్టేషన్ పరిధిలోని దేవులపల్లి గ్రామంలో సోమవారం జరిగింది. వివరాల్లోకి వెళ్తే ఆ గ్రామానికి చెందిన మహమ్మద్ షఫీ (47) సోమవారం మధ్యాహ్నం గ్రామ శివారులోని ఎర్రకుంటలో దూకి చనిపోతున్నానని స్థానికంగా చెప్పి వెళ్లాడు. ఈ సమాచారాన్ని తెలుసుకున్న కుటుంబీకులకు, పలువురు గ్రామస్థులు అక్కడకు చేరుకుని కుంటలో గాలించగా మృతదేహం లభ్యమైంది. మృతుడికి భార్య, ముగ్గురు కూతుర్లు ఉన్నారు. ఆర్థిక ఇబ్బందులతోపాటు తన వాటా రావాల్సిన భూమి పంచి ఇవ్వడం లేదన్న కారణంతో చనిపోతున్నట్లు అతడు తెలిపినట్లు సమాచారం. దీనిపై ఎలాంటి ఫిర్యాదు అందలేదని ఎస్ఐ సుభాష్‌ను తెలిపారు.

జాతకం మారిపోయింది




చిలక జ్యోతిష్యుల గుడిసెలు..

అందరి జ్యోతిష్యం చెప్పే వారి జీవితంలో జరిగే మార్పులు మాత్రం పసిగట్టలేకపోయారు. మారుతున్న కాలంలో వారికి అన్నం పెట్టే చిలక ఎగిరిపోయింది. నేటి ఆధునిక యుగంలో చిలక జ్యోతిష్యుల వృత్తికి ప్రజాదరణ కరువై రానురాను వారి జీవనమే ప్రశ్నార్థక మారుతున్న తరుణంలో వారి జీవనస్థితిగతులపై కథనం.



- చిలక జ్యోతిష్యుల జీవనం అగమ్యగోచరం
- ఆన్‌లైన్‌లోనే అన్ని లభ్యంతో జనం అనాసక్తి
- చిలుకను బంధిస్తే జరిమానా..
- చేసేదేమీ లేక భిక్షాటన చేస్తూ జీవనం..
- ప్రభుత్వ సాయం కోసం ఎదురుచూపులు

కంది, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి) : పంజరంలో చిలకను పట్టుకుని, భుజాన సంచి వేలాడదీసుకుని 'చిలక పంచాంగం చెబుతాం.. జ్యోతిష్యం చెబుతాం..' అంటూ ఊరూరా తిరిగే చిలక జ్యోతిష్యుల జీవనం దుర్భరంగా మారింది. పొద్దున్నే బయలుదేరి, రాత్రి ఇంటికి చేరే వీరి బతుకులు దినదిన గండం నూరేళ్ల ఆయుష్షు అన్న చందంగా మారాయి. తమ పూర్వీకుల నుంచి వచ్చిన చిలక పంచాంగానికి నేడు ఆదరణ కరువవడంతో వారు ఉపాధి కోల్పోతున్నారు. పూటగడవడమే కష్టంగా మారడంతో దిక్కుతోచని స్థితిలో కొందరు అంగళ్లలో పాత దుస్తులు విక్రయించడం, కూలీ పనులు చేసుకుంటుంటే, మరి కొందరు భిక్షాటనతో కాలం వెళ్లదీస్తున్నారు.

40 కుటుంబాల పరిస్థితి దయనీయం..

సంగారెడ్డి జిల్లా కేంద్రానికి ఆనుకుని ఉన్న కంది దగ్గరలోని లక్ష్మీనగర్ కాలనీలో 40 కుటుంబాలు ఉంటున్నాయి. ఆ కుటుంబాలు 45 సంవత్సరాల క్రితం వికారాబాద్ జిల్లాలోని బషీరాబాద్ మండలం ఎక్వా గ్రామం నుంచి ఇక్కడకు వలస వచ్చాయి. స్థానికంగా గుడిసెలు వేసుకుని చుట్టుపక్కల గ్రామాల్లో చిలక జోస్యం చెబుతూ జీవనం సాగిస్తున్నారు. అయితే నేడు ఆన్‌లైన్‌లోనే రాశిఫలాలు, జాతకాలు, జ్యోతిష్యం లభ్యమవుతుండడంతో జనం చిలక జోస్యంపై ఆసక్తి చూపడం లేదు. దీంతో వారికి ఉపాధి కరువై జీవనం అగమ్యగోచరంగా మారింది.

రూ.25 వేలు జరిమానా

రామచిలకలే ఆధారంగా చేసుకుని బతుకుతున్న తరుణంలో ఫారెస్టు అధికారులు రామచిలకలను బంధించడం నేరమంటూ వాటిని స్వాధీనం చేసుకోవడం, రూ.25 వేలు జరిమానా విధించడం, ఆరు నెలల జైలు శిక్ష విధించడం చేస్తామని హెచ్చరించారు. దీంతో మూలిగే నక్కపై తాటిపండు పడ్డ చందంగా వీరి పరిస్థితి మారింది. ఇక్కడ చిలక జ్యోతిష్యులు దాదాపు 200 మంది ఉంటే అందులో 120 మంది దాకా ఇప్పటికీ తడకలు, టార్పాలిన్లతో కట్టుకున్న గుడిసెల్లోనే ఉంటున్నారు. ఒకే గుడిసెలో ఎనిమిది మంది వరకు జీవనం సాగిస్తున్నారు. అంతేకాకుండా కరెంట్, తాగునీరు, మరుగుదొడ్లు వంటి కనీస వసతులు కూడా లేకుండా దుర్భరమైన పరిస్థితులను ఎదుర్కొంటున్నారు.

దరి చేరని ప్రభుత్వాల వాగ్దానాలు..

ప్రభుత్వాలు మారుతున్నా వీరి బతుకులు మారడం లేదు. అందరికీ ఇళ్ల స్థలాలు ఇస్తామని, పక్కా ఇళ్లు కట్టిస్తాం, అన్ని సౌకర్యాలు కల్పిస్తామంటూ ప్రజాప్రతినిధులు చేస్తున్న వాగ్దానాలన్నీ నీటిమీద రాతలుగా మారుతున్నాయని వారు వాపోతున్నారు. 1993లో కేవలం 17 మందికి మాత్రం ఇళ్ల స్థలాలు ఇచ్చారు. మిగతా వారు చెప్పులరిగేలా ప్రభుత్వ ఆఫీసుల చుట్టూ తిరిగినా పట్టించుకోవడంలేదని, ఆసరా పింఛన్లు కూడా అందడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఉపాధి కల్పించాలి..



ఉన్నతాధికారులు ఒక్కసారి వచ్చి మా గుడిసెలను సందర్శించాలి. వానొచ్చినా, ఎండొచ్చినా, చలిపెట్టిన గుడిసెల్లోనే మగ్గాల్సిన పరిస్థితి మాది. మాలో కొందరికి ఇళ్ల స్థలాలు ఉన్నా కూడా ఇల్లు కట్టుకునే స్తోమత లేదు. ప్రభుత్వం కనీసం రేకుల షెడ్లయినా నిర్మించి ఇస్తే మాకు కాస్త ఊరట కలుగుతుంది. రోజువారి కూలీ పనులు కూడా మాకు సరిగా దొరకడం లేదు. ఈ విషయం కూడా అధికారులు దృష్టి సారించి ఉపాధి కల్పిస్తే మాకు మేలు జరుగుతుంది.

-కొండ్రమ్, చిలక జ్యోతిష్యుడు

చతుర్విధ ప్రక్రియతోనే భూగర్భ జలాల పెంపు

బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యుడు మర్రి శశిధర్‌రెడ్డి


గొటిగర్‌పల్లి గ్రామంలో వాటర్‌షెడ్ పనుల వివరాలను తెలుసుకుంటున్న మర్రి శశిధర్‌రెడ్డి బృందం

కోహీర్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): చతుర్విధ జల ప్రక్రియతోనే భూగర్భ జలాలను పెంచడం సాధ్యమవుతుందని జాతీయ విపత్తుల నిర్వహణ అథారిటీ మాజీ వైస్ చైర్మన్, బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యుడు మర్రి శశిధర్‌రెడ్డి అన్నారు. సోమవారం సంగారెడ్డి జిల్లా కోహీర్ మండలంలోని గొటిగర్‌పల్లి గ్రామంలో గతంలో చేపట్టిన వాటర్‌షెడ్ పనులను ఆయన పరిశీలించారు. అనంతరం శశిధర్‌రెడ్డి మాట్లాడుతూ 2001-2002 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం నీటి భద్రతలో భాగంగా నీరు-మీరు కార్యక్రమం ద్వారా రూ.30 లక్షలతో వాటర్‌షెడ్ చేపట్టినట్లు తెలిపారు. అప్పట్లో విశ్రాంత ఇంజనీర్ ఇన్ చీఫ్ జలవనరుల నిపుణులు టి.హనుమంతరావు మట్టికట్టలతో చతుర్విధ జల ప్రక్రియ కార్యక్రమంపై పూర్తి అవగాహన కల్పించి గొటిగర్‌పల్లి గ్రామంలో వాటర్‌షెడ్ నిర్మించినట్లు తెలిపారు. అప్పటి ఉంచి భూగర్భ జలాలు పెరుగుతున్నాయన్నారు. కోట్ల రూపాయలు ఖర్చు చేసి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు చేపట్టడం కంటే అతి తక్కువ ఖర్చుతో వాటర్‌షెడ్ పనులను చేపట్టి భూగర్భ జలాలు పెంచవచ్చన్నారు. మన రాష్ట్రంలో కూడా వాటర్‌షెడ్ పనులు చేపట్టాలని ఇటీవల ముఖ్యమంత్రికి లేఖ రాసినట్లు తెలిపారు. ఆయన వెంట పర్యావరణవేత్త ప్రొఫెసర్ పురుషోత్తంరెడ్డి, రామ్ కిషోర్, నరహరి వేణుగోపాలరెడ్డి, అప్సర్, గ్రామ మాజీ సర్పంచ్ రాచయ్య గ్రామ రైతులు తదితరులు ఉన్నారు.

తూప్రాన్ డీఈ, ఏడీఈ, ఏఈల బదిలీ


ఏడీఈగా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్

తూప్రాన్, అక్టోబరు 4: (ఆంధ్రజ్యోతి): తూప్రాన్ విద్యుత్ డివిజన్ పరిధిలో డీఈ, ఏడీఈ, ఏఈల బదిలీ జరిగాయి. ఈ మేరకు సీఎండీ ఆదేశాలు జారీ చేయగా, పలువురు ఈరోజు బాధ్యతలు స్వీకరించారు. తూప్రాన్ విద్యుత్ డీఈ రాజేంద ర్‌ను చంపాపేటకు బదిలీ చేయగా, కొండాపూర్ నుంచి గరత్‌మంతరాజ్‌ను తూప్రాన్ డీఈగా నియమించారు. తూప్రాన్ సబ్ డివిజన్ ఏడీఈ రాజమల్లేశంను పటాన్‌చెరు బదిలీ చేయగా, హబ్సీగూడ నుంచి శ్రీనివాస్ ను తూప్రాన్ ఏడీఈగా నియమించారు. డివిజన్ పరిధిలోని వెల్దుర్తి ఏఈ వెంకటేశ్వర్లును తూప్రాన్ ఏఈగా బదిలీ చేయగా, రామాయంపేట ఏఈ పెంట్యానాయక్‌ను వెల్దుర్తి ఏఈగా నియమించారు. చేగుంట ఏఈగా హైదరాబాద్‌కు చెందిన భరత్‌ను నియమించారు. రామాయంపేట ఏఈని నియమించాల్సి ఉంది. తూప్రాన్ ఏడీఈ శ్రీనివాస్, తూప్రాన్ ఏఈ వెంకటేశ్వర్లు బాధ్యతలు స్వీకరించారు.

పిల్లల కథల పోటీలలో కొండపాక విద్యార్థి ప్రతిభ


ఎంపికైన హర్షవర్ధన్

కొండపాక, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి) : మాచిరాజు బాల సాహిత్య పీఠం వారు రెండు తెలుగు రాష్ట్రాలలో గల పిల్లలకు నిర్వహించిన కథల పోటీలలో కొండపాక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థి జి.హర్షవర్ధన్ ప్రోత్సాహ బహుమతికి ఎంపికైనట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విఠల్ నాయక్ తెలిపాడు. నవంబరు 3న రవీంద్రభారతిలో నిర్వహించే సన్మాన కార్యక్రమంలో విజేతలకు ప్రకటించిన నగదు బహుమతితో పాటు తెలుగు పిల్లల కథల పుస్తకం, జ్ఞాపిక, ప్రశంసాపత్రం అందజేస్తారని పేర్కొన్నారు. పోటీల్లో ప్రతిభ కనపరచి బహుమతికి ఎంపికైన హర్షవర్ధన్‌ను పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

సత్తా చాటిన జక్కాపూర్ విద్యార్థిని..


ప్రహర్షి

సిద్దిపేట రూరల్, అక్టోబర్ 14 (ఆంధ్రజ్యోతి): మాచిరాజు బాల సాహిత్య పీఠం హైదరాబాద్ వారు నిర్వహించిన కథల పోటీల్లో నారాయణరావుపేట మండలం జక్కాపూర్ ఉన్నత పాఠశాలలో తొమ్మిదవ తరగతి చదువుతున్న విద్యార్థిని కారంకంటి ప్రహర్షి రాసిన సాహసం కథ ప్రోత్సాహక బహుమతికి ఎంపికైందని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సయ్యద్ షౌకత్ అలీ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కథల పోటీలకు తెలుగు రాష్ట్రాల నుంచి 232 కథలు రాగా అందులో 28 మంది విద్యార్థులు రాసిన కథలను ఉత్తమ కథలుగా ఎంపిక చేసినట్లు మాచి రాజు బాల సాహిత్య పీఠం నిర్వాహకులు మాచిరాజు కామేశ్వరరావు తెలిపారన్నారు. విజేతలైన విద్యార్థులకు నవంబరు 3న హైదరాబాద్లోని రవీంద్ర భారతిలో సన్మానంతో పాటు నగదు బహుమతి, జ్ఞాపిక, ప్రశంసా పత్రంతో పాటు బాల సాహిత్యానికి చెందిన పుస్తకాలు అందజేస్తారన్నారు. ఈ సందర్భంగా ప్రహర్షినీ, ప్రోత్సహించిన ఉపాధ్యాయురాలు కరుణను ఉపాధ్యాయులు, గ్రామస్థులు, బాల సాహిత్య రచయితలు అభినందించారు.

జాతీయస్థాయి యోగా పోటీలకు గంగారం విద్యార్థులు


శాకేర,మాధవి

కొండాపూర్, అక్టోబరు14 (ఆంధ్రజ్యోతి): గంగారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు జాతీయ స్థాయి యోగా పోటీలకు ఎంపికైనట్లు జిల్లా యోగా అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు విజయ్ కుమార్, రమేష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పటన్‌చెరులో జరిగిన రాష్ట్ర స్థాయి యోగా పోటీలలో పాల్గొని ఉత్తమ ప్రదర్శన కనబరిచి రిథమిక్ యోగా విభాగంలో జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. నవంబరు నెల 11వ తేది నుంచి 14 వరకు అస్సాం రాష్ట్రం గౌహతిలో జరుగే జాతీయ యోగా పోటీల్లో పాల్గొంటారని వెల్లడించారు. జాతీయ స్థాయిలో జరిగే పోటీలో మంచి ప్రతిభ కనబర్చాలని పలువురు అకాంక్షించారు. విద్యార్థులను ఉపాధ్యాయులు, గ్రామస్థులు నర్సిహారెడ్డి, నర్సింహులు, అంజిరెడ్డి, భాస్కర్, రవి, కాంతయ్య, శేఖర్ అభినందించారు.

భారీ వర్షం..


శివంపేటలో నేలకొరిగిన వరి పంట

పుల్‌కల్, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి పుల్కల్ మండలంలో సోమవారం భారీ వర్షం కురిసింది. దీంతో విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. గంటపాటు ఏకధాటిగా కురువడంతో సంగారెడ్డి-నాందేడ్, అకోలా 161 జాతీయ రహదారిపై ట్రాఫిక్ జామైంది. తాడ్దానిపల్లి గ్రామ శివారులో గల టోల్‌ప్లాజా వద్ద ఒక్క సారిగా ద్విచక్ర వాహనాలు నిలిచిపోవడంతో చిన్న పిల్లలు అవస్థలు పడ్డారు. సుల్తాన్‌పూర్ గ్రామ శివారులోని ఓ ఫంక్షన్ హాలులో రాష్ట్ర వైద్య, ఆరోగ్య, టెక్నాలజీ శాఖ మంత్రి సీ.దామోదర రాజనరసింహ ముఖ్యఅతిథిగా అలయ్ బలయ్ కార్యక్రమం జరుగుతుండగానే విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. శివంపేట గ్రామంలో వర్షం దాటికి వరి పంట నేలకొరిగింది. మరో పక్షం రోజుల్లో కోతకు రానున్న ప్రస్తుతం కురుస్తున్న వర్షానికి నేలకొరగడంతో రైతులు ఆర్థికంగా నష్టపోయారు.


ప్రవహిస్తున్న వరద నీరు

తడిసిన ధాన్యం..

కొల్చారం, అక్టోబరు 14 : మండలంలోని పలు గ్రామాలలో సోమవారం భారీ వర్షం కురిసింది. ధాన్యం వర్షానికి తడవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. కొల్చారం, అప్పాజీపల్లి, పోతం శెట్టి పల్లి రైతులు ధాన్యాన్ని ఆరబెట్టడంతో సాయంత్రం పూట వర్షం కురవడంతో రైతులు టార్పాలిన్లతో కప్పారు. పొలంలో ఉన్న వరి పంట సైతం నేల కొరిగిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



పిడుగుపాటుకు యువకుడి మృతి


రవి(ఫైల్)

కల్హేర్, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి) : పిడిగుపడి యువకుడి మృతిచెందాడు. వివరాల్లోకి వెళ్తే మండల పరిధిలోని బీబిపేట గ్రామానికి చెందిన సంగెపు రవి(25) సోమవారం పశువుల మేపేందుకు తన పొలానికి వెళ్లాడు. ఉరుములు, మెరుపులతో భారీ వర్షం కురుస్తూ పిడుగు పడటంతో రవి అక్కడిక్కడే మరణించాడు. మృతుడికి భార్య భూమిక, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ప్రభుత్వం రవి కుటుంబాన్ని ఆదుకోవాలని మండల బీజేపీ అధ్యక్షుడు ఎన్నం అనిల్‌రెడ్డి కోరారు.

బస్సులు కిటకిట..

స్పెషల్ బాదుడుతో బావురు!


సంగారెడ్డి కొత్త బస్టాండ్‌లో సీటు కోసం ఎగబడుతున్న ప్రయాణికులు

సంగారెడ్డి అర్బన్/మెదక్ అర్బన్, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి) : దసరా, బతుకమ్మ పండుగల నేపథ్యంలో ఆర్టీసీ ప్రత్యేక బస్సుల పేరుతో ప్రయాణికులపై ఛార్జీల మోత మోగిస్తున్నది. ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో అదనపు ఛార్జీలు వసూలు చేస్తున్నది. ఉదాహరణకు రూ.100 బస్సు ఛార్జీ ఉంటే ప్రత్యేక బస్సుల పేరిట మరో రూ.50 కలుపుకుని రూ.150 ప్రయాణికుల నుంచి వసూలు చేస్తున్నారు. ఈ విషయం టికెట్ తీసుకున్నాక ప్రయాణికుడికి తెలియడంతో కంగుతింటున్నారు. దీంతో కొందరు ప్రయాణికులు కండక్టర్‌తో వాగ్వివాదం పెట్టుకొంటున్న పరిస్థితి ఉన్నది. ఛార్జీల పెంపుపై ముందస్తుగా ఎలాంటి ప్రకటన చేయకుండానే ప్రత్యేక బస్సుల్లో ఛార్జీలు పెంచి ప్రయాణికుల జేబులకు చిల్లులు వేశారని మండిపడుతున్నారు.

కిక్కిరిసిన బస్టాండ్లు..

బతుకమ్మ, దసరా పండుగలకు సొంతూళ్లకు వచ్చిన వారు ఆది, సోమవారాలు తిరుగు ముఖం పట్టడంతో సంగారెడ్డి కొత్త బస్టాండ్, పాత బస్టాండ్, పోతిరెడ్డిపల్లి చౌరస్తా ప్రయాణికులతో కిక్కిరిసిపోయింది. విద్యాసంస్థలకు దసరా సెలవులు కూడా ముగియడంతో విద్యార్థులు పట్టణాల బాటపట్టారు. పండగల సందర్భంగా 500 స్పెషల్ బస్సులు వేశామని అధికారులు చెబుతున్నా.. అయినా సరిపడా బస్సులు లేకపోవడంతో ప్రయాణికులు కొంత ఇబ్బందులు పడ్డారు. బస్టాండుల్లో ప్రయాణికుల రద్దీ తీవ్రంగా ఉండటంతో కొందరు ప్రైవేటు వాహనాలను ఆశ్రయించారు.

ప్రత్యేక బస్సుల్లోనే ఛార్జీల పెంపు

పండగ రద్దీ నేపథ్యంలో షెడ్యూల్డ్ బస్సులు కాకుండా ప్రత్యేక బస్సులు నడుపుతున్న వాటికే అదనపు వసూలు చేస్తున్నట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు. ఏదేనీ రూట్‌లో ప్రయాణికులతో వెళ్లి తిరిగి వచ్చేటప్పుడు రద్దీ ఉండకపోవడంతో సంస్థ నష్టపోవాల్సి వస్తున్నందున అదనపు ఛార్జీలను వసూలు చేస్తున్నామని పేర్కొన్నారు. మంగళవారం కూడా అదనపు వసూలు ఉంటాయని స్పష్టం చేశానే. కాగా దసరా ప్రయాణికుల రద్దీతో సంస్థకు రోజుకు రీజియన్ వ్యాప్తంగా సుమారు కోటి 30 లక్షల ఆదాయం సమకూరుతున్నదని అధికారులు తెలిపారు.

14 రోజుల్లో రూ.2.50 కోట్ల ఆదాయం

మెదక్ అర్బన్, అక్టోబరు14(ఆంధ్రజ్యోతి): బతుకమ్మ, దసరా పండుగలు టీఎస్ఆర్టీసీకి ఫుల్ గిరాకీ తెచ్చిపెట్టింది. పండుగకు మెదక్ డిపో నుంచి ప్రధానంగా ఆరు రూట్లల్లో ఆర్టీసీ పల్లెవెలుగు బస్సులతో పాటు ఎక్స్‌ప్రెస్‌లు, డీలక్స్ బస్సులను పెద్ద సంఖ్యలో నడిపింది. ఈ నెల 1 నుంచి 13 వరకు రూ.2.50 కోట్ల ఆదాయం వచ్చినట్లు అధికారులు తెలిపారు.

నర్సాపూర్ బస్టాండు వద్ద ధర్నా..

నర్సాపూర్, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): బస్సుల్లో అదనంగా ఛార్జీలు వసూలు చేయడాన్ని నిరసిస్తూ సోమవారం నర్సాపూర్ బస్టాండు వద్ద ప్రయాణికులు ధర్నా చేశారు. దసరా ముగిసిన తర్వాత తిరుగు ప్రయాణంపై కూడా అదనంగా డబ్బులు దండుకోవడంపై మండిపడ్డారు. ప్రధాన రోడ్డుపై నిరసనతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది.



అనుమానాస్పద స్థితిలో పోస్టల్ ఉద్యోగి మృతి

సిద్దిపేట అర్బన్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి) : నీటిలో పడి పోస్టల్ ఉద్యోగి (బ్రాంచ్ పోస్టుమాస్టర్) మృతి చెందిన సంఘటన సోమవారం సిద్దిపేటలో చోటుచేసుకుంది. త్రీ టౌన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సిద్దిపేట సుభాష్ నగర్ కు చెందిన నితిన్‌కుమార్(22) జగదేవ్‌పూర్ మండలం చాట్లపల్లి బ్రాంచ్ పోస్టుమాస్టర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. ఈ నెల 13న తన స్నేహితులతో కలిసి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. ఫోన్ చేయగా తాత గారి ఇంటి వద్ద ఉన్నానని ఇక్కడే ఉంటానని చెప్పడంతో కుటుంబ సభ్యులు వెతకడం మానేశారు. సోమవారం ఉదయం నుంచి ఫోన్ స్విచ్ ఆఫ్ రావడంతో కుటుంబ సభ్యులు వెతకగా సిద్దిపేట సమీపంలోని వెలమ ఫంక్షన్ హాల్ వెనకాల గల తిమ్మికుంట వద్ద చెప్పులు కనిపించాయి. అనుమానం వచ్చి అందులో వెతకగా నితిన్ మృతదేహం లభించింది. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

భిన్నత్వంలో ఏకత్వంలా కలిసిమెలిసి ఉండాలి

● సిద్దిపేట ఏసీపీ మధు

సిద్దిపేట రూరల్, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): జాతి, మతం, కులం అనే వర్గ భేదాలు లేకుండా భిన్నత్వంలో ఏకత్వంలా అందరూ కలిసిమెలిసి ఉండాలని సిద్దిపేట ఏసీపీ మధు గ్రామస్థులకు సూచించారు. సోమవారం నారాయణరావుపేట మండలం జక్కాపూర్‌లో శాంతి సమావేశం నిర్వహించి మాట్లాడారు. గ్రామాల్లో చిన్న చిన్న సంఘటనలు జరిగినప్పుడు అందరూ కలిసి ఐకమత్యంగా ఉంటూ సమస్యను పరిష్కరించుకోవాలని చెప్పారు. చెప్పుడు మాటలు విని ఐకమత్యాన్ని చెడగొట్టుకోవద్దని తెలిపారు. అకస్మాత్తుగా ఏదైనా సంఘటన జరిగితే మత పెద్దలు, కులపెద్దలు ముందుకు వచ్చి సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను, చిన్నకోడురు ఎస్‌ఐ బాలకృష్ణ, రాజగోపాలపేట ఎస్‌ఐ అసిఫ్, ఏఎస్‌ఐ వెంకట్ గౌడ్, గ్రామ పెద్దలు, వివిధ కులాల సంఘాల ప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.

టీపీసీసీ అధ్యక్షుడిని కలిసిన సాకి ఆనంద్

సిద్దిపేట టౌన్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్‌ను హైదరబాద్‌లోని గాంధీభవన్‌లో సిద్దిపేటకు చెందిన కాంగ్రెస్ నాయకుడు సాకి ఆనంద్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆనంద్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రవేశపెట్టిన పథకాలను లబ్ధిదారులకు అందేలా చూడాలని, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ సూచించినట్లు చెప్పారు.


టీపీసీసీ అధ్యక్షుడితో సాకి ఆనంద్

అలంకారప్రాయంగా డంపింగ్‌యార్డులు

● సేకరించిన చెత్తను గ్రామ శివారుల్లో తగలబెడుతున్న వైనం
● తడి, పొడి చెత్త ప్రచారానికే పరిమితం
● అధికారుల నిర్లక్ష్యంతో నెరవేరని ప్రభుత్వ లక్ష్యం

సిద్దిపేట రూరల్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో సేకరించిన తడి, పొడి చెత్త ద్వారా వ్యర్థాలను అమ్మి గ్రామపంచాయతీలకు ఆదాయ వనరులు కల్పించాలన్న ఉద్దేశంతో గత ప్రభుత్వం నిర్మించిన డంపింగ్‌యార్డులు అలంకారప్రాయంగా మిగిలిపోతున్నాయి. సిద్దిపేట రూరల్ మండలంలోని 14 గ్రామ పంచాయతీల్లో, నారాయణరావుపేట మండలంలో 10 గ్రామపంచాయతీల్లో డంపింగ్‌యార్డును నిర్మించారు. ప్రారంభంలో గ్రామ పంచాయతీల మధ్య పోటీతత్వంతో తడి, పొడి చెత్తను సేకరించి కంపోస్టు ఎరువులు తయారు చేసి హరితహారం మొక్కలకు వినియోగించారు. వాటికి వినియోగించగా మిగిలిన ఎరువులను ఇతరులకు విక్రయించి గ్రామ పంచాయతీలకు ఆదాయం సమకూర్చుకునేది. ప్రభుత్వం మారడం.. సర్పంచుల పదవీకాలం ముగిసిన వెంటనే ప్రభుత్వం ప్రత్యేకాధికారుల పాలన విధించడంతో గ్రామాల్లో తడి, పొడి చెత్త సేకరణకే పరిమితం చేసి డంపింగ్‌యార్డులకు కంపోస్టు ఎరువులను తయారు చేయకుండా గ్రామ శివారులోని చెరువు గట్ల వద్ద కాలువల్లో చెత్తను పడేసి తగలబెట్టి వాయు కాలుష్యానికి అధికారులే కారకులవుతున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు.


మల్యాల చెరువుగట్టు సమీపంలో పడేసిన తడి, పొడి చెత్త



లక్ష్మీదేవిపల్లిలో నిర్వహణ లేక అస్తవ్యస్తంగా ఉన్న డంపింగ్‌యార్డు

అధికారుల పర్యవేక్షణ లోపం

డంపింగ్‌యార్డులు నిర్మించిన ప్రారంభంలో మండలం నుంచి జిల్లా స్థాయి అధికారుల వరకు డంపింగ్‌యార్డుల్లో కంపోస్టు ఎరువుల తయారీపై పర్యవేక్షణలు నిర్వహించి గ్రామాలను స్వచ్ఛ గ్రామాలుగా తీర్చేందుకు పోటీ తత్వంతో పనిచేశారు. అందుకుగాను తడి, పొడి చెత్త సేకరణకు రెండురకాల డబ్బాలను ప్రతీ ఇంటికి గ్రామపంచాయతీల నుంచి అందజేశారు. ఆయా గ్రామపంచాయతీల్లోని డంపింగ్‌యార్డులో ఎన్ని క్వింటాళ్ల కంపోస్టు ఎరువులు తయారు చేశారని నిరంతర పర్యవేక్షణ కొనసాగించే వారు. వారం వారం తడి, పొడి చెత్త నిర్వహణపై సమీక్షలు నిర్వహించేవారు. కానీ నేడు ప్రత్యేకాధికారుల పాలనలో క్షేత్రస్థాయిలో పర్యవేక్షణలు నామమాత్రంగానే మారిపోయాయి. కేవలం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి చేతులు దులుపుకుంటున్నారు. అధికారుల పర్యవేక్షణ లోపంతో గ్రామాల్లో చెత్త సేకరణ కొనసాగుతున్నప్పటికీ లక్షలు వెచ్చించి నిర్మించిన డంపింగ్‌యార్డులను వినియోగించకుండా వాటి నిర్వహణను గాలికి వదిలేశారు. దీంతో ప్రజాధనాన్ని నిరుపయోగం చేస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు.

కంపోస్టు ఎరువులు తయారు చేయించాలి



గ్రామాల్లో తడి, పొడి చెత్త సేకరణ చేసి డంపింగ్‌యార్డుల్లో కంపోస్టు ఎరువులు తయారు చేయాలి. లక్షల్లో ఖర్చు చేసి నిర్మించిన డంపింగ్‌యార్డు షెడ్లు నిరుపయోగంగా మారకుండా అధికారులు వినియోగంలోకి తేవాలి. కొంత మంది అధికారుల నిర్లక్ష్యంతో లక్ష్యం నీరుగారిపోతుంది. ఉన్నతస్థాయి అధికారులు పర్యవేక్షణ చేపట్టి కంపోస్టు ఎరువులు తయారు చేయించే విధంగా చర్యలు తీసుకోవాలి. నిర్లక్ష్యం వహించే అధికారులపై త్వరలోనే కాంగ్రెస్ పక్షాన కలెక్టర్‌కు పిర్యాదు చేస్తాం.

- గౌటీ బాబేష్, టీజీ కాంగ్రెస్ ఫిషర్ మెన్ రాష్ట్ర కార్యదర్శి

కాంగ్రెస్ నాయకులకు సిగ్గూ, శరం లేదు

● ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడానికి వస్తే అడ్డుకుంటామంటారా?
● దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి మండిపాటు

జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం


తొగుటలో కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యతో కలిసి ప్రారంభిస్తున్న దుబ్బాక ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి

తొగుట, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి) : మాజీమంత్రి, స్వర్గీయ ముత్యంరెడ్డి అంటే అన్ని పార్టీల నేతలకు ఎంతో గౌరవం ఉంది. నేడు చెట్టు పేరు చెప్పుకుని కొందరు కాంగ్రెస్ నాయకులు సిగ్గూ, శరం లేకుండా ప్రతిపక్ష నాయకులను అడ్డుకుంటామని చిల్లర రాజకీయాలు చేయడం మంచి పద్ధతి కాదని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం తొగుట మార్కెట్‌యార్డులో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యతో కలిసి ఆయన ప్రారంభించి మాట్లాడారు. అంతకు ముందు ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి కార్యక్రమాన్ని కాంగ్రెస్ నేతలు అడ్డుకుంటారనే సమాచారంతో తొగుట సీఐ లతీఫ్ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీపీఎం రాజయ్య, ఏపీడీ మధుసూధన్, తహసీల్దార్ శ్రీకాంత్, మార్కెట్ కమిటీ కార్యదర్శి స్వామి తదితరులు పాల్గొన్నారు.

● దౌల్తాబాద్/దుబ్బాక/రాయపోల్: మండల పరిధిలోని గోవిందాపూర్, దుబ్బాక మండలం అప్పన్నపల్లి, రాయపోల్ మండలంలోని ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కివెంకటయ్యతో కలిసి ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ ఏపీఎం యాదగిరి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రహీమోద్దీన్ పాల్గొన్నారు.

● బెజ్జంకి: మండలంలోని తోటపల్లి, బెజ్జంకి గ్రామాల్లోని వ్యవసాయ మార్కెట్‌యార్డులో సోమవారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పీఏసీఎస్ చైర్మన్ తన్నీరు శరత్‌రావు, ఏఎంసీ చైర్మన్ పులి కృష్ణతో కలిసి ప్రారంభించారు.

● హుస్నాబాద్: హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్‌యార్డులో సోమవారం సహకారం సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత ప్రారంభించారు.

● కొండపాక: కొండపాక మండలం రాంపల్లి గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని సిద్దిపేట అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి డీఆర్డీవో జయదేవ్‌తో కలిసి సోమవారం ప్రారంభించారు.

● గజ్వేల్: గజ్వేల్ మండలం అహ్మదీపూర్‌లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్‌రెడ్డి వైస్ చైర్మన్ సర్దార్‌ఖాన్‌తో కలిసి ఆయన ప్రారంభించి మాట్లాడారు.

● జగదేవ్‌పూర్: జగదేవ్‌పూర్ మండలం చాట్లపల్లిలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాన్ని గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్‌రెడ్డి ప్రారంభించారు.

● మర్కుక్: మర్కుక్ మండలం ఎర్రవల్లి గ్రామంలో ఐకేపీ ద్వారా ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాన్ని గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్‌రెడ్డి ప్రారంభించారు.

● నంగునూరు: నంగునూరు మండలం పాలమాకులలో గ్రామాఖ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు తప్పేట శంకర్ పాల్గొన్నారు.


బెజ్జంకి మండలం తోటపల్లి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

● సిద్దిపేట రూరల్: నారాయణరావుపేట మండలం కోదండరావుపల్లిలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఎంపీడీవో శ్రీరాములు ప్రారంభించారు.

● మద్దూరు: మండలంలోని వంగపల్లిలో స్వర్ణాంధ్ర గ్రామైఖ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని చేర్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కామిడి జీవన్‌రెడ్డి ఏపీఎం బాబురావుతో కలిసి ప్రారంభించారు.

● చిన్నకోడూరు: మండలంలోని రామంచలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహసీల్దార్ జయలక్ష్మీ, ఎంపీడీవో జనార్ధన్ ఏపీఎం ఆంజనేయులతో కలిసి ప్రారంభించారు.

● కోహెడ: కోహెడ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డీపీఎం కరుణాకర్ సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి శోభ, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మంద ధర్మయ్య, మాజీ సర్పంచులు పాల్గొన్నారు.

● అక్కన్నపేట: అక్కన్నపేట మండలం అంతకపేటలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆర్డీవో రామ్మూర్తి ప్రారంభించారు. ఇందులో డీఎస్‌వో తనుజ, తహసీల్దార్ అనంతరెడ్డి, ఎంపీడీవో జయరాం, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు జంగాపల్లి ఐలయ్య పాల్గొన్నారు.

ప్రమాదానికి కారణమైన వ్యక్తిపై కేసు

మద్దూరు, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): అతివేగంగా బైక్‌పై వస్తూ మోపెడ్‌పై వెళ్తున్న వ్యక్తిని ఢీకొట్టిన ఘటనలో ఓ వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ షేక్ మహబూబ్ తెలిపారు. ఈ నెల 12న మద్దూరు గ్రామానికి చెందిన లక్కపల్లి సత్యనారాయణ మోపెడ్‌పై ఎస్సీ కాలనీకి వస్తున్నాడు. ధర్మారం గ్రామానికి చెందిన గుడెసె మహేష్ బైక్‌పై అతివేగంగా వచ్చి సత్యనారాయణను ఢీకొట్టగా గాయాలై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

ఘనంగా దుర్గాదేవి నిమజ్జనం


చిన్నకోడూరు పెద్ద చెరువులో అమ్మవారిని నిమజ్జనం చేస్తున్న నిర్వాహకులు

చిన్నకోడూరు, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పలు గ్రామాల్లో శరన్నవరాత్రుల్లో నిత్య పూజలు అందుకున్న అమ్మవార్లను నిర్వాహకులు ఆదివారం రాత్రి నిమజ్జనానికి తరలించారు. పలు గ్రామాల్లో ఆదివారం రాత్రి ప్రారంభమైన అమ్మవార్ల శోభాయాత్ర సోమవారం ముగిసింది. ఆయా గ్రామాలలో ప్రధాన వీధుల గుండా అమ్మవార్ల శోభాయాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా యువకులు, చిన్నారులు, మహిళల నృత్యాలు, దాండియా ఆటలు అందరినీ అలరించాయి. అనంతరం ఆయా గ్రామాల్లోని చెరువుల్లో అమ్మవార్లను నిమజ్జనం చేశారు.

'క్రీడలతో శారీరక దృఢత్వం'

దౌల్తాబాద్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): క్రీడలతో శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత దొరుకుతుందని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సయ్యద్ రహీమోద్దీన్ అన్నారు. బతుకమ్మ, దసరా పండుగను పురస్కరించుకుని బీఆర్ఎస్ దౌల్తాబాద్ మండల యువజన నాయకుడు నర్ర రాజేందర్ ఆధ్వర్యంలో నాలుగురోజులపాటు దొమ్మాటలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు.మంగళవారం క్రికెట్‌లో విజేతలైన జట్లకు రహీమోద్దీన్, నర్ర రాజేందర్ బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో దొమ్మాట సొసైటీ చైర్మన్ నర్ర సత్యం తదితరులు పాల్గొన్నారు.

స్వేరోస్ జాతీయ సదస్సును విజయవంతం చేయాలి

● స్వేరోస్ వర్గల్ మండలాధ్యక్షుడు కిష్టనోల్ల స్వామి


జాతీయ సదస్సు పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న స్వేరోస్ నాయకులు

వర్గల్, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల కేంద్రంలో ఈ నెల 27న నిర్వహించే స్వేరోస్ జాతీయ సదస్సును విజయవంతం చేయాలని స్వేరోస్ మండలాధ్యక్షుడు కిష్టనోల్ల స్వామి పిలుపునిచ్చారు. సోమవారం వర్గల్ మండల కేంద్రంలో కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. స్వేరోస్ నెట్‌వర్క్ ఆధ్వర్యంలో 12 ఏళ్లుగా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి దేశ విదేశాల నుంచి స్వేరోస్ నెట్‌వర్క్ అందించిన వ్యాపారవేత్తలు, డాక్టర్లు, ఇంజనీర్లు వస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ జుట్లు రాజు, కిష్టనోల్ల సురేష్, కొమ్ము పరశురాములు, స్వామి పాల్గొన్నారు.

చినుకుపడితే చిత్తడే


బురదమయంగా మద్దూరు కల్వర్టు

మద్దూరు, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): చినుకు పడితే చాలు మద్దూరు మండలం పెట్రోల్ పంపు సమీపంలోని కల్వర్టుకు గుంతలు పడి ప్రమాదకరంగా మారింది. దీంతో వాహనదారులు అవస్థలు పడుతుండడంతో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఎర్రమట్టి పోసి రాకపోకలకు అంతరాయం లేకుండా చేశారు. గుంతలు పడ్డ కల్వర్టుకు సిమెంట్ కంకరవేసి శాశ్వత మరమ్మతులు చేపట్టాలని ఆర్అండ్‌బీ అధికారులకు వాహనదారులతో పాటు మండల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



సిద్దిపేట టౌన్: ఆత్మీయ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు

సిద్దిపేట టౌన్/తొగుట, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): సిద్దిపేట పట్టణంలోని శుభోదయ పాఠశాలలో 2000-2001 బ్యాచ్‌కు చెందిన పదో తరగతి విద్యార్థులు, తొగుట మండలం ఎల్లారెడ్డిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2006-07 సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం సోమవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుని యోగక్షేమాలు తెలుసుకున్నారు. అనంతరం చదువులు నేర్పిన గురువులను సత్కరించారు.


తొగుట: ఆత్మీయ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు







స్కాలర్‌షిప్, ఫీజురీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలి

● యూఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర అధ్యక్షుడు తాటికొండ రవి డిమాండ్

గజ్వేల్, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను ప్రభుత్వం విడుదల చేయాలని యూఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర అధ్యక్షుడు తాటికొండ రవి డిమాండ్ చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలని కోరుతూ డిగ్రీ, పీజీ కళాశాలల యజమాన్యాలు నిర్వహిస్తున్న బంద్‌కు భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ తరపున రాష్ట్ర కమిటీ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ తమ ప్రభుత్వం తెచ్చిన పథకాలని గొప్పలు మాట్లాడే కాంగ్రెస్ ప్రభుత్వం.. ఎందుకు విడుదల చేయట్లేదని ప్రశ్నించారు. ప్రభుత్వం వెంటనే స్కాలర్‌షిప్, ఫీజురీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలి: బీఆర్‌ఎస్‌వీ

సిద్దిపేట టౌన్, అక్టోబరు14 (ఆంధ్రజ్యోతి): ఫీజురీయింబర్స్‌మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలని బీఆర్‌ఎస్‌వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కంకటి నవీన్‌గౌడ్, సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు రెడ్డి యాదగిరి, నియోజకవర్గ అధ్యక్షుడు పయ్యావుల శ్యామ్‌యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం సిద్దిపేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్‌వీ నాయకులు గుజ్జ రాజు, ఇరుగంటి రమేష్ పాల్గొన్నారు.

'మల్లన్నసాగర్'లో మౌలిక సదుపాయాలు కల్పించండి

● సీఐటీయూ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు బండ్ల స్వామి

గజ్వేల్, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో నివాసముంటున్న మల్లన్న సాగర్ నిర్వాసితుల కాలనీలో కనీస సౌకర్యాలు, మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని సీఐటీయూ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు బండ్ల స్వామి డిమాండ్ చేశారు. గజ్వేల్‌లో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఊరు, వాడ, ఎద్దు, వ్యవసాయం వదిలి ప్రాజెక్టు కోసం త్యాగం చేసిన నిర్వాసితులను గత ప్రభుత్వం గాలికి వదిలేసిందన్నారు. గజ్వేల్ పట్టణంలో నిర్వాసితులకు ఏర్పాటుచేసిన కాలనీలో కనీస సౌకర్యాలు లేవన్నారు. ఎనిమిది గ్రామాలు, ఆరు మధిర గ్రామాలు, పదివేల 500 వందల జనాభా నివాసముంటున్న మల్లన్నసాగర్ కాలనీలకు కనీసం శ్మశాన వాటిక లేకపోయిందన్నారు. కాలనీలో కాలం చేసిన వారిని అక్కడున్న గుట్టల్లో దహనం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా మల్లన్న సాగర్ నిర్వాసితులు నివాసముంటున్న గ్రామాలకు గజ్వేల్ పట్టణం నుంచి బస్సులు రావడం లేదన్నారు. కాలనీలో ఎక్కడ బస్టాండ్లు నిర్మించలేదని, ప్రజలు ద్విచక్ర వాహనాలు, కాలినడక, ఆటోలు ద్వారా గజ్వేల్‌కు చేరుకుంటున్నారని చెప్పారు. వెంటనే మల్లన్నసాగర్‌లో బస్టాండ్లు నిర్మించాలని డిమాండ్ చేశారు. భూనిర్వాసితుల సమస్యలపై సిద్దిపేట కలెక్టర్ మనుచౌదరి, గజ్వేల్ ఎమ్మెల్యే, మాజీ సీఎం కేసీఆర్, ఎంపీ రఘునందన్‌రావు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి స్పందించాలన్నారు. మల్లన్నసాగర్ కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

అటవీ శాఖలో పుష్పరాజ్‌లు

5వ పేజీ తరువాయి..

చేసి, డీఎఫ్‌వో కార్యాలయంలో భద్రపర్చాలి. కానీ, అవి ధూలే ప్రాంతంలోని సా మిల్లులో లభించాయి. వీటితో పాటు సంగారెడ్డి జిల్లా అటవీ శాఖాధికారి శ్రీధర్‌రావు సంతకం ఉన్న మరో 5 పర్మిట్లను కూడా మహారాష్ట్ర విజిలెన్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. వారు ఈ విషయంపై సంగారెడ్డి డీఎఫ్‌వోను సంజాయిషీ కోరారు. కలప తరలించడానికి జారీ అయిన పర్మిట్లు కూడా పొంతన లేకుండా ఉన్నాయి. మెదక్ జిల్లాకు చెందిన పర్మిట్లతో సంగారెడ్డి జిల్లా గుమ్మడిదలలోని ఓ టింబర్ డిపో నుంచి మహారాష్ట్రకు తరలిస్తున్నట్లు ఉంది. ఈ నేపథ్యంలో మెదక్ డీఎఫ్‌వో కార్యాలయంలో విజిలెన్స్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. సంబంధిత హార్డు కాపీలను స్వాధీనం చేసుకున్నారు. మెదక్ రేంజ్, జహీరాబాద్ రేంజ్ కార్యాలయాల్లో ఆపరేటర్లుగా ఉన్న ఇద్దరు అన్నదమ్ములు కలిసి పర్మిట్లను దొంగిలించి స్మగ్లర్లకు అమ్ముకున్నారని అధికారులు అనుమానిస్తున్నారు. దీనిపై విచారణ జరపాలని మెదక్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని వారు తెలిపారు. దోషులెవరనేది త్వరలో తెలుస్తుందన్నారు. అయితే పర్మిట్ల వ్యవహారంలో నెపం కంప్యూటర్ ఆపరేటర్లపై నెట్టి అధికారులు తప్పించుకుంటున్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

మూడూ అరుదైన కలప జాతులు

మహారాష్ట్రలోని ధూలేలో పట్టుబడిన అకేషియా, కటేచూ, సండ్ర అరుదైన వృక్ష జాతులని అటవీ అధికారులు చెబుతున్నారు. అకేషియా వృక్షాలు తెలంగాణలోనూ అక్కడక్కడా కనిపిస్తాయని తెలిపారు. ఈ కలపను కాగితం, ఫర్నిచర్ తయారీకి, జంతువుల చర్మాల శుద్ధికి వినియోగిస్తారని చెప్పారు. కటేచూ, సండ్ర వృక్ష జాతులు రాష్ట్రంలో ఎక్కడా కనిపించవన్నారు. కటేచూ దీని నుంచి కిళ్లీలో వాడే కాసు తీస్తారని తెలిపారు.